ఆకాశవాణి హైదరాబాద్

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 28.09.24 సాయంత్రం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సికింద్రాబాద్ బొల్లారంలో ఈశాన్య ప్రాంత కళా మహోత్సవ్ ను ప్రారంభించారు.

2. లెబనాన్ బీరుట్ లో నిన్న తాము జరిపిన దాడుల్లో హెజ్ బొల్లా అగ్ర నాయకుడు హసన్ నస్రుల్లా మరణించినట్లు ఇజ్రాయిల్ రక్షణ దళాలు ప్రకటించాయి.

3. జమ్ము కశ్మీర్ ప్రజలు శాంతిని,తమ పిల్లల ఉన్నత భవిష్యత్తును కోరుకుంటున్నారని బిజెపి సీనియర్ నాయకుడు,ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ విదేశాల్లోని తమ మనసులోని భావాలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం 114వ సంచిక రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది.

**PRESIDENT:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు హైదరాబాద్ సమీపంలోని షామీర్ పేట వద్ద ఉన్న నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో 21వ స్నాతకోత్సవంలో పాల్గొని ప్రతిభప్రదర్శించిన విద్యార్థులకు బంగారు పతకాలను అందచేశారు. వివిధ అంశాల్లో కోర్సులు పూర్తి చేసిన వారికి పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ దేశంలో సంపన్నులకు అందుబాటులో ఉన్నంతగా న్యాయం పేదలకు అందడం లేదని, ఈ విషయంలో అసమానత తొలగాలని అన్నారు. ఆర్థిక స్థోమత, ఇతర సమస్యల కారణంగా పౌరులకు న్యాయం పొందే అవకాశాలు కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని రాష్ట్రపతి తెలిపారు. న్యాయం అందించడంలో న్యాయస్థానాలకు సహకారం అందించడంలో న్యాయవాదుల బాధ్యత అని చెప్పారు.

ఎమ్ ఎస్ ఎల్

NASRALLAIH ISRAIL

లెబనాన్ రాజధాని బీరుట్ లో నిన్న తాము జరిపిన దాడుల్లో షియా ఇస్లామిక్ రాజకీయ పార్టీ హెజ్ బొల్లా అగ్ర నాయకుడు హసన్ నస్రుల్లా మరణించాడని ఇజ్రాయిల్ రక్షణ దళాలు ప్రకటించాయి. హసన్ మరణాన్ని ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి లెఫ్టనెంట్ కల్నల్ నదౌ షోషాని ఎక్స్ లో ప్రకటించారు. నస్రుల్లా ఇరాన్ మద్దతుతో కొనసాగుతున్న హెజ్ బుల్లా వర్గానికి 32 ఏళ్ళుగా రాజకీయ, ఆధ్యాత్మిక నాయకునిగా ఉన్నాడు. బీరుట్ దక్షిణ ప్రాంతంలోని దహి యా యే దక్షిణ పట్టణం పై జరిపిన వైమానిక దాడుల వల్ల హెజ్ బొల్లా సదరన్ ఫ్రంట్

కమాండర్ అలీ కర్కీ, అదనపు కమాండర్లు హతులయ్యారు. హెజ్ బొల్లా నాయకులు లక్ష్యంగా తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయిల్ తెలిపింది.

NSD

REV.J&K PM RALLY

జమ్ము కశ్మీర్ ప్రజలు శాంతిని తమ పిల్లల ఉన్నత భవిష్యత్తును కోరుకుంటున్నారనీ, బీజెపి సీనియర్ నాయకులు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. జమ్ములో ఈరోజు ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ... గడిచిన రెండు దశల శాసనసభ ఎన్నికల్లో భారీగా ఓటింగ్ జరగడమే ఇందుకు నిదర్శనమన్నారు. దేశంకోసం ప్రాణాలర్పించే వారిని కాంగ్రెస్ పార్టీ గౌరవించదన్నారు. గత నాలుగు దశాబ్దాల కాలంలో సైనిక కుటుంబాలు ఒకహోదా, ఒక పించను పొందకుండా చేసింది కాంగ్రెసేనని ఆరోపించారు. 2014లో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన తర్వాత ఒక హోదా ఒక పించను అమలు చేసామని దాని ద్వారా సైనిక కుటుంబాలు ఎక్కువ లబ్ది పొందాయని మోదీ అన్నారు. జమ్ము కశ్మీర్ లో 40 శాసనసభ స్థానాల్లో మంగళవారం తుది విడత పోలింగ్ జరగనుంది. 2016 సంవత్సరంలో ఇదే రోజున మన దేశం పాకిస్తాన్ పై సర్జికల్ స్ట్రైక్ జరిపిందని గుర్తు చేశారు.

NSD

PM RALLY-HISAR

హర్యానాలోని హిస్సార్ లో కూడా ఈరోజు నరేంద్రమోదీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. దళితులు , వెనుక బడిన వర్గాలకు కాంగ్రెస్ తలుపులు పూర్తిగా మూసుకుపోయాయని ఆరోపించారు.

హర్యానా లో ప్రజల బాధల్ని పట్టించుకోకపోగా .. కాంగ్రెస్ లో అంతర్గత కలహాలు తీవ్ర స్థాయికి చేరాయని అన్నారు.

**ఎన్ఇ పి 2020**

2020 నూతన విద్యా విధానం మౌలిక స్వరూపాన్ని అమలు చేయడం వల్ల వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధన లో ఉపయుక్తం గా ఉంటుందని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ అన్నారు. జాతీయ విద్యా విధానం పటిష్ట అమలుకు ప్రాధాన్యతను ఆయన ప్రస్తావించారు. హైదరాబాద్ ఇంగ్లీష్ విదేశీ భాషల విశ్వవిద్యాలయ (EFLU) లో నిర్వహించిన "సఫాయి మిత్ర సురక్షా శివిర్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశ్వవిద్యాలయం కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, సైంటిఫిక్ పబ్లిషింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో కోర్సులు అందించి, ప్రస్తుతం ఇప్పు అందిస్తున్న కోర్సులతో వాటిని అనుసంధానించాలని డాక్టర్ సుకాంత మజుందార్ సూచించారు. విద్యా పరిపాలకులు, డీన్లు, విభాగాధిపతులతో మాట్లాడారు. ఎన్ ఎస్ డి

MOS.STEEL AND HEAVY INDUSTRIES

144 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తితో మన దేశం ప్రపంచంలో రెండో అతిపెద్ద తయారీ దారుగా ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజ్ శ్రీనివాస వర్మ వెల్లడించారు. కొత్త ఢిల్లీలో హరిత ఉక్కు ఉత్పత్తి పై ఏర్పాటైన మూడు రోజుల అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ ఉక్కు

రంగంలో సాంకేతిక ఆవిష్కరణ ముడిసరుకు సామర్థ్యాన్ని ప్రశంసించారు. దీని వల్ల ప్రపంచ ఉక్కు ఉత్పత్తి 2 బిలియన్ టన్నులకు సమీపంగా ఉందని అన్నారు

NSD

BIHAR GIRIRAJ SINGH

దేశం 60 వేల కోట్ల రూపాయల చేనేత వస్త్రాలు, హస్త కళాఖండాల ఎగుమతి లక్ష్యం సాధించాలని తమ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని జౌళీశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చెప్పారు. ప్రస్తుతం వీటి ఎగుమతులు 45 వేల కోట్ల రూపాయల మేర జరుగుతున్నాయని, ఆర్థిక వనరుల కల్పన, శిక్షణ పెంచడం అవసరమని ఆయన తెలిపారు. పాట్నాలో ఉపేంద్ర మహారథి శిల్ప సంస్థాన్ లో హస్త కళాఖండాల ఎగుమతి ప్రోత్సాహక మండలి మొదటి కార్యాలయం ప్రారంభోత్సవంలో గిరిరాజ్ సింగ్ ప్రసంగించారు. NSD

**మన్ కీ బాత్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ విదేశాల్లోని తమ మనసులోని భావాలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం 114వ సంచిక రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది. ఆకాశవాణి, దూరదర్శన్ నెట్ వర్క్ లోనూ, ఎఐఆర్ న్యూస్ వెబ్ సైట్ లోనూ, న్యూస్ ఆన్ ఎఐఆర్ యాప్ లోనూ ప్రసారమవుతుంది. ఎఐఆర్, దూరదర్శన్ ప్రధానమంత్రి కార్యాలయం , సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యూట్యూబ్ ఛానళ్ళలోనూ ప్రసారమవుతుంది. హిందీ ప్రసంగం వెంటనే తెలుగు, ఇతర అన్ని ప్రాంతీయ భాషలలో అనువాదం ప్రసారమవుతోంది.

ఎన్ ఎస్ డి

**ఫెస్టివల్ ఆఫ్ డెమోక్రసీ**

మహారాష్ట్రలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో భారీగా ఓటు వేసి ప్రజాస్వామ్య ఉత్సవానికి విజయం చేకూర్చాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఆ రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధతపై రెండు రోజుల పాటు సమీక్ష జరిపిన అనంతరం ప్రధాన ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... 11 రాజకీయ పక్షాల ప్రతినిధులను, చట్టం అమలు సంస్థల అధికారులను కలుసుకున్నామని చెప్పారు. ఎన్నికల సంఘం కమీషనర్లు గ్యాన్ కుమార్, సుఖ్ బీర్ సింగ్ సంధు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

HARYANA FIRE

హర్యానాలో సోనీ పథ్ లో అక్రమంగా నడుపుతున్న బాణసంచా తయారీ కర్మాగారంలో భారీ అగ్ని ప్రమాదం జరిగి ముగ్గురు చనిపోయారు. కర్మాగారం లో భారీ శబ్దాలతో కూడిన పేలుడు వల్ల సమీప గృహాల గోడలు బీటలు వారాయని ఆకాశవాణి విలేకరి తెలియజేశారు.

NSD

WB RAIN

ఉత్తర బెంగాల్ లోని డూర్స్ రీజియన్ కొండ ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల నదులకు భారీ వరద నీరు చేరింది. డార్జిలింగ్, జలపాయ్ గురి, ఫూచ్ బిహార్ జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆ

ప్రాంతాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. సమీప రాష్ట్రం సిక్కింలో కూడా వర్షాలు పడుతున్నాయి.

NSD

NEPAL RAIN

నేపాల్ లో ఎడతెరిపిలేని వర్షాల వల్ల తూర్పున శంకువ సభలోని అరుణ్ నుంచి పశ్చిమ ప్రాంతంలోని కపిలవస్తు లోని బనగంగా వరకు ఉన్న అన్ని నదుల్లో నీటి మట్టం పెరిగింది.

NSD

BADMINTON-MACAU OPEN

In Macau Open Badminton, India's Treesa Jolly and Gayatri Gopichand exited the championship following a loss to the Chinese Taipei pair of Hung En-Tzu and Hsieh Pei Shan in the women's doubles semi-finals, today. The 23rd world ranking pair of Treesa Jolly and Gayatri Gopichand went down to their 54th-ranked opponents by 21-17, 16-21, 21-10. The duo's loss also brought India's challenge to an end in the competition. Earlier, Kidambi Srikanth was also knocked out in the quarter-finals of men's singles, last night.

PM RALLY-HISAR

Senior BJP leader and Prime Minister Narendra Modi addressed a public rally in Hisar, Haryana, today. Speaking on the occasion, Mr. Modi accused the Congress, saying that the doors of Congress are completely closed for Dalits and backward classes. Taking a jibe at the friction and infighting in the Haryana Congress, the Prime Minister said that a fight is on within the